క్లుప్తంగా

భక్తమార్కండేయ ఆలయంలో పూజలు



దోమలపెంట: భక్తమార్కండేయ శివాలయంలో పద్మశాలీలు శనివారం రాఖీ పౌర్ణమిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఆలయంలో విఘ్నేశ్వరస్వామి, కుమారస్వామిలకు పూజలు, రుద్రాభిషేకం, శ్రీలలితా అమ్మవారి అభిషేకం చేశారు. తదుపరి పద్మశాలీయులందరూ నూలు పౌర్ణమి గాయత్రి ధారణ చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

తాడూరు: మండల కేంద్రంలోని స్థానిక శివాలయంలో భక్తమార్కండేయ స్వామికి పూజలు చేశారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో నారాయణ, వామనమూర్తి, చిన్నకృష్ణయ్య, రమేష్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

వేద పాఠశాలలో వేడుకలు



కల్వకుర్తి రూరల్: మండలంలోని మార్చాల గ్రామపంచాయతీ పరిధిలోని సూర్యలత కాటన్ మిల్ ఆవరణలో ఉన్న వేద పాఠశాలలో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో వేదం నేర్చుకుంటున్న విద్యార్థులకు శ్రావణ పూర్ణిమ సందర్భంగా నూతన గాయత్రీలను ధరించి వేడుకలు చేశారు. శ్రావణ పౌర్ణిమ విశిష్టతను గురువు విద్యార్థులకు వివరించారు.

ఉచిత వైద్య శిబిరం



చారకొండ: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీశైల పుణ్యక్షేత్రంలో దర్శనానికి విచ్చేసిన భక్తులకు మండల కేంద్రానికి చెందిన గ్రామీణ వైద్యులు చిల్వేరు శ్రీనివాసులు వారి తల్లిదండ్రులు మల్లప్ప, మల్లమ్మల స్మారకంగా పద్మశాలి సత్రం ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు వైద్య సేవలు అందించి, అవసరమయిన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీశైలంలో భక్తుల రద్దీ సమయాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి సేవలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో శ్రీశైల దేవస్థాన కమిటీ అధ్యక్షుడు శ్రీధర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు చంద్రశేఖర్, సత్రం ధర్మకర్తలు తదితరులు ఉన్నారు.

మహిళలపై దాడులు అరికట్టాలి



నాగర్‌కర్నూల్ రూరల్: సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టి సోదర భావాన్ని పెంపొందించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు అన్నారు. మండలంలోని బొందలపల్లిలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్షా బంధన్ నిర్వహించారు. మహిళా హక్కులను కాపాడే విధంగా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుభాష్, నాయకులు బద్రి, శివ, బాలరాజు, మంజుల, సుష్మిత, చెన్నమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

నటుడు మహేష్‌బాబు జన్మదిన వేడుకలు



కొల్లాపూర్: సినీ హీరో మహేష్‌బాబు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు శనివారం కొల్లాపూర్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్‌చేసి స్థానికులకు పంచారు. విశ్వశాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనం ఏర్పాటు చేసేందుకు రూ.5 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో కమలాకర్‌రావు, రామకృష్ణగౌడ్, ఆనంద్‌శెట్టి, చిన్నా, విక్రమ్, పండు, ఉస్మాన్, జగదీశ్వర్‌నాయుడు, రామకృష్ణగౌడ్, షాబుద్దీన్ ఉన్నారు.



జిల్లా కేంద్రంలో చిన్నారికి రాఖీ కడుతున్న సోదరీమణులు



తెలకపల్లిలో..



పెద్దకొత్తపల్లిలో..

రాఖీ.. అనుబంధం



అచ్చంపేటలో ఆర్టీసీ కండక్టర్లకు రాఖీ కడుతున్న సోదరి



లింగాల కస్తూర్బా పాఠశాలలో..



వెల్దండలో..

రాఖీ అంటే కేవలం తాడు కాదని, అది సోదరులపై సోదరీమణులకు ఉండే ఆప్యాయత, ప్రేమకు నిదర్శమని పలువురు అన్నారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శనివారం జిల్లావ్యాప్తంగా మహిళలు తమ అన్న, తమ్ముళ్లకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎంచుకున్న రంగాల్లో రాణించాలని ఆశీర్వదించారు. అనంతరం సోదరులు ఆడపడుచులకు చీరలు, బహుమతులు ఇచ్చి వారిపై ఉండే ఆప్యాయతను పంచుకున్నారు. గ్రామాలకు ఆడపడుచుల రాకతో పండుగ వాతావరణం నెలకొంది. రాఖీలు, స్వీట్ల కొనుగోళ్లతో దుకాణ సముదాయాలు కిటకిటలాడాయి. వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆలయాలు, కమ్యూనిటీ భవనాల్లో సామూహిక రాఖీ పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా 'నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష.. మనమందరం దేశానికి రక్ష' అని నినాదాలు చేశారు. - సాక్షి, నెట్‌వర్క్



కోడేరులో..



జూపల్లిలో..



చారకొండలో..



తెలకపల్లిలో రాఖీ దుకాణాల వద్ద సందడి



తాండ్రలో సోదరుడికి రాఖీ కడుతున్న చిన్నారి,



కుడికిల్లలో..



కల్వకుర్తిలో..



అచ్చంపేటలో వెంకటేశ్వర్మకు రాఖీ కడుతున్న షాజహాన్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలి

నాగర్‌కర్నూల్ రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును పార్లమెంట్‌లో చట్టం చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించినా.. కేంద్రం నాన్చుడు ధోరణి అవలంభిస్తోందని మండిపడ్డారు. బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకుంటే తెలంగాణ నుంచి గెలిచిన ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ శ్రీనివాసులు, పొదిలి రామయ్య, అశోక్, మధు, శివరాం, మల్లికార్జున్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పలకల పంపిణీ



తిమ్మాజిపేట: మండలంలోని చేగుంట అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు స్థానిక నేతాజీ యువజన సంఘం యువకులు పలకలు, పండ్లు పంపిణీ చేశారు. నేతాజీ యువజన సంఘం కార్యదర్శి మాదం శ్రీహరి ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం(జీడీ కానిస్టేబుల్) రావడంతో అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చిన్నారులకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం. అధ్యక్షుడు గాలి రాజు, కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి సుమంత్, క్రీడా కార్యదర్శి వివేక్‌రెడ్డి, శివకుమార్, శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, శ్రీలక్ష్మి, ఆయా రేణుక, తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తుల ఆహ్వానం

సాక్షి, నెట్‌వర్క్: కొత్తగా పట్టా పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతుబీమా కోసం ఈ నెల 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఏఓలు కృష్ణయ్య, రమేష్ నాయక్, చిన్న ఉస్సేన్, నాగజ్యోతి, తనూజరాజ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2025 జూన్ 5వ తేదీ వరకు కొత్తగా భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్లు చేసుకున్న రైతులు, అదేవిధంగా విరాసత్‌ల ద్వారా భూములు పొందిన రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలను రైతు బీమా నమోదు దరఖాస్తుకు జతచేసి గడువులోగా సంబంధిత ఏఈఓకు గానీ, మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

వైభవంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు



జిల్లా కేంద్రంలో..

కందనూలు: జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ సీతారామచంద్రస్వామి ఆలయంలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు కందాడై వరదరాజన్ అయ్యంగార్ మాట్లాడుతూ సూక్ష్మమార్గంలో మోక్షం పొందుటకు శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారిని పూజించడం ఎంతో పుణ్య ఫలితమన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు వేద ఆశీర్వచనం అందజేశారు. రామాలయం అన్నప్రసాద కమిటీ వారిచే భోజన వసతి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు అర్థం రవీందర్, మల్లేష్, గొల్ల రాములు, నారాయణ, కిషోర్ పాల్గొన్నారు.

నారసింహుడి సన్నిధిలో..

తిమ్మాజిపేట: మండలంలోని అప్పాజిపల్లి గుట్టపై స్వయంభుగా వెలిసిన శ్రీలక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో వేదం గంగాధరశర్మ ఆధ్వర్యంలో భక్తులు భక్తిశ్రద్ధలతో వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భ గుడిలో ఉన్న స్వామివారిని, అండాళమ్మ, శ్రీలక్ష్మి అమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలను అందజేశారు.

పొంగిపొర్లుతున్న దుందుభీ వాగు



ఉప్పునుంతల మండలం మొల్గర వద్ద కాజ్‌వే రోడ్డుపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న దుందుభీ వాగు

ఉప్పునుంతల: ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు మండల సరిహద్దులో ఉన్న దుందుభీ వాగు శుక్రవారం రాత్రి నుంచి పొంగిపొర్లుతుంది. దాంతో మొల్గర వద్ద వాగులో ఉన్న కాజ్‌వే రోడ్డుపై వరద భారీగా ప్రవహిస్తుండటంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అచ్చంపేట నుంచి కల్వకుర్తి వరకు నడిచే షటిల్ బస్సును రద్దు చేయడంతో రాఖీ పండుగ వేళ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసులు వాగు వద్ద కాజ్‌వే రోడ్డుకు భారీకేడ్లు అడ్డుగా పెట్టి వాహనదారులు వెళ్లరాదని హెచ్చరిస్తున్నారు. ఈ ప్రాంతంలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రతియేటా వర్షాకాలంలో వాగు ప్రవహించినప్పుడు వాహనాలు వెళ్లే పరిస్థితి లేక పరిసర గ్రామాల ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కొల్లాపూర్‌లో వర్షం

కొల్లాపూర్: పట్టణంలో శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు 16.8 సెం.మీగా వర్షపాతం నమోదైంది. దీంతో చెరువులు, కుంటల్లోకి నీరు చేరుకుంది.



కొల్లాపూర్‌లో..

తిమ్మాజిపేట: ఖరీఫ్ పంటలు వేసుకున్న రైతులు పదిహేను రోజులుగా వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. రెండు రోజుల పాటు తిమ్మాజిపేట మండలంలో కురుస్తున్న వర్షాలు రైతులలో సంతోషాన్ని నింపింది. తిమ్మాజిపేట మండలంలో రైతులు ఖరీఫ్ పంటలుగా పత్తి, వరి, మొక్కజొన్న, కంది, మిరప తదితర పంటలు వేసుకున్నారు. తాజా కురుస్తున్న వర్షాలతో పంటలు కళకళలాడుతున్నాయి.

'గిరిజనుల హక్కులకు భంగం



మాట్లాడుతున్న అశోక్

కొల్లాపూర్ రూరల్: మండలంలోని అమరగిరిలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్, జిల్లా నాయకులు దశరథం నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల హక్కులను కాలరాస్తున్నాయని వాపోయారు. వాటిని కాపాడుకునేందుకు అందరం ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు. ప్రభుత్వాలు గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తరతరాలుగా గిరిజనులు కాపాడుకుంటూ వస్తున్న సంస్కృతి, భాష, ఆచారాలు ఇతర మతాల ప్రభావం పడి ఉనికి కోల్పోతున్నాయన్నారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. గిరిజనులకు అన్ని వసతులు కల్పించకుంటే ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమలో బర్మల కురుమయ్య, వీరస్వామి, శివ, నిమ్మల మల్లయ్య, రాముడు, గోవిందు తదితర గిరిజనులు ఉన్నారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



వెల్దండలో యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

కల్వకుర్తి: పట్టణంలోని ఇందిరానగర్ కమాన్ వద్ద శనివారం యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలరాజు జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ యువకులదే అని, యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయతి విజయకుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్, చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, రాహుల్, నాని, విజయ భాస్కర్, రవి, సైదులు, పాండురంగారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యుజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్‌గౌడ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ్‌కుమార్, మట్ట వెంకటయ్యగౌడ్, రషీద్, పుల్లయ్య, అంజయ్య, రమేష్,చంద్రశేఖర్, శంకర్‌నాయక్, కొండల్, మహేష్, రాజు, శ్రీను, సమీర్, రమేష్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కల్వకుర్తి రూరల్/వెల్దండ: పట్టణంలోని 132/33 కేవీ ఉప కేంద్రంలో మరమ్మతుల కారణంగా డివిజన్ పరిధిలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శంకరయ్య, వెల్దండ ఇన్‌చార్జి ఏఈ వెంకటేష్ శనివారం తెలిపారు. మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాలు, వంగూరు, ఊర్కొండ, గట్టు, ఇప్పలపల్లి, చారకొండ, జూపల్లి, బొల్లంపల్లి, బైరాపూర్, రాచూర్, కుప్పగండ్ల, వెల్దండ విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం

కొల్లాపూర్: పట్టణంలో ఆదివారం తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రావు సోమవారం పేర్కొన్నారు. నేషనల్ హైవే నిర్మాణ పనుల కారణంగా సింగోటం నుంచి కొల్లాపూర్‌కు తాగునీటిని సరఫరా చేసే పైప్‌లైన్ బొంగరాల మిట్ట ప్రాంతంలో దెబ్బతిందని, మరమ్మతు పనులు జరుగుతున్నందున తాగునీటి సరఫరా నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించి, సహకరించాలని కోరారు.

ఎస్టీయూ ఆర్థిక కమిటీ సభ్యుడిగా ఒగ్గు సుదర్శన్

అచ్చంపేట: పట్టణంలోని టంగాపూర్ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వగ్గు సుదర్శన్ ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడిగా నియమితులైయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పర్వత్‌రెడ్డి, సదానందంగౌడ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మురళి, శ్రీధర్‌రావు, రాష్ట్ర ప్రతినిధులు ఈశ్వర్, లక్ష్మోరావు, రమేష్, ప్రభాకర్, జమీల్‌అహ్మద్ వివిధ మండలాల ప్రధాన బాధ్యులు వారిని అభినందించారు. పదవీ విరమణ పొందిన ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక సభ్యుడు మాదంశెట్టి సత్యనారాయణను సన్మానించినారు.

కాపులేని మామిడి చెట్ల నరికివేత



పెద్దకొత్తపల్లి: మండలంలో 30 ఏళ్ల క్రితం నాటిన మామిడి చెట్లు కాపు రాకపోవడంతో రైతులు వాటిని నరికేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు బాచారం, సాతాపూర్, ముష్టిపల్లి గ్రామాల్లో దాదాపుగా 90 ఎకరాల మామిడి తోటలను నరికేసినట్లు రైతులు తెలిపారు. 30 ఏళ్ల నుంచి ఏపుగా కాసిన మామిడి తోటలు ఐదేళ్లుగా కాపు రాకపోవడంతో వాటిని వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. మండలంలో 16,732 ఎకరాలల్లో మామిడి తోటలు ఉన్నాయి.

బోడ గుండయ్య ఉత్సవం

వీపనగండ్ల: మండల కేంద్రానికి సమీపంలో గుట్టపై వెలసిన బోడ గుండయ్య ఉత్సవాలను శనివారం మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు, గ్రామస్తులు సుఖసంతోషాలతో ఉండాలని ఆలయానికి వెళ్లి బండరాలపై బెల్లంతో తయారు చేసిన పానకాన్ని వరదపాయసంగా పోయడం ఇక్కడ ఆనవాయితి. ఎడ్లబండ్లతో పాటు, పూనకం వచ్చిన శివసత్తులు డప్పుమేళాలతో ఊరేగింపు నిర్వహించి ఆ తర్వాత గ్రామంలోని గంగమ్మతల్లి ఆలయానికి చేరుకు ని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

108 అంబులెన్స్ తనిఖీ



ఊర్కొండ: మండల కేంద్రంలోని 108 అంబులెన్స్‌ను జిల్లా మేనేజర్ శ్రీను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లోని వివిధ రకాల పరికరాల పనితీరు, మందులు, రికార్డులను పరిశీలించారు. ఆపద సమయంలో ఫోన్ వస్తే తక్షణమే 108 అంబులెన్సులు సంబంధిత ప్రదేశానికి చేరుకొని క్షతగాత్రులను దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అంబులెన్స్ సిబ్బంది మారుతి, లక్ష్మణ పాల్గొన్నారు

పండగ పూట ఆర్టీసీ చార్జీల దోపిడీ



కల్వకుర్తి రూరల్: హిందువుల పండుగల సందర్భంలో చార్జీలు పెంచి ఆర్టీసీ దోపిడీలకు తెగబడడాన్ని నిరసిస్తూ శనివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి రోజు ప్రత్యేక బస్సుల పేరిట రాష్ట్ర ప్రభుత్వం బస్సుల్లో 50 శాతం అదనపు చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపడం ఏంటని ప్రశ్నించారు. బస్టాండ్‌లో అన్ని ప్రత్యేక బస్సులే ఉన్నాయన్నారు. కావాలని కుట్రపూరితంగా ప్రభుత్వం ధరలు పెంచి ప్రజల జేబులకు చిల్లు పెట్టిందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణగౌడ్, రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్‌రెడ్డి, బోడా నరసింహ, పాలకూర రవిగౌడ్, సురేందర్‌గౌడ్, వివేకానంద, మాయని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ జితేందర్‌కు సన్మానం



నాగర్‌కర్నూల్ క్రైం: బిజినేపల్లి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ జితేందర్ ఓ గుర్తుతెలియని మృతదేహానికి తన సొంత డబ్బులతో దహన సంస్కారాలు చేశారు. దీంతో కానిస్టేబుల్‌ను రోడ్‌సేఫ్టీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో సన్మానించారు. ఈసందర్భంగా మట్లాడుతూ రోడ్ సేఫ్టీ ఆర్గనేషన్ ప్రెసిడెంట్ వెంకటేష్ మాట్లాడుతూ సేవాభావంతో గుర్తుతెలియని మృతదేహానికి అంతిమ సంస్కారం చేయడం కానిస్టేబుల్ జితేందర్ గొప్పదమని, ప్రతి ఒక్కరూ సేవాకార్యక్రమాలు చేసి ఆపదలో ఉన్నవారికి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు కుంభం మల్లేష్, నర్సింహారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.